VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 134
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
గురువారం 22 అక్టోబర్ 2026

## శాంతిభద్రతల్లో ఆదర్శంగా ఏపీ

● బాధితులకు భరోసాగా పోలీసు శాఖ ● రాజకీయ ముసుగులో చేసే నేరాలపై ఉక్కుపాదం ● రప్పా రప్పా అంటూ రౌడీయిజం చేస్తే అణచివేయండి ● పోలీసు అమర వీరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం ● పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు





**మంగళగిరి,కలంకౌంటర్ :** శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ పోలీసు శాఖ దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాక్షించారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, బాధితులకు భరోసా ఏర్పడాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవనం సాగించే పరిస్థితులు కల్పించాలని పోలీస్ శాఖకు సూచించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో బుధవారం నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పోలీసులను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ఖాకీ అంటే బాధ్యత.. పోలీసు అంటే భరోసా అని సీఎం పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి పోలీసులే ధైర్యం, స్థైర్యమని అన్నారు. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ముందుగా గుర్తుకొచ్చేది పోలీసులేనని చెప్పారు. ప్రజల ఇళ్లలో పండుగ వెలుగులు నింపేందుకు పోలీసులు తమ కుటుంబాల పండుగలకు దూరమవుతున్నారని అన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రులు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దసరా ఉత్సవాలను అత్యంత ప్రశాంతంగా ప్రజలు నిర్వహించు కోవటంలో పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని అన్నారు. 1959 అక్టోబరు 21న లడఖ్‌లో చైనా సైనికుల దాడిని తిప్పికొడుతూ పదిమంది పోలీసులు వీరమరణం పొందారని, వారి త్యాగానికి గుర్తుగా ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం కేవలం సానుభూతి కాదని, సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

**శాంతిభద్రతలతోనే పెట్టుబడులు..** ఆంధ్రప్రదేశ్ పోలీసులకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని చంద్రబాబు అన్నారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడంలో, నక్సలిజాన్ని ఎదుర్కోవడంలో, మత కలహాలను అరికట్టడంలో పోలీసులు అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని గుర్తుచేశారు. శాంతిభద్రతలు, అభివృద్ధి, ఉపాధి, ప్రజల సుఖసంతోషాలు పరస్పరం ముడిపడి ఉన్నాయని చెప్పారు. భద్రతపై నమ్మకం ఉన్న ప్రాంతాలకే పెట్టుబడులు వస్తాయని, పరిశ్రమలు ఏర్పాటై ఉద్యోగ, ఉపాధి

- 2లో

## మంగళగిరిలో వైసీపీకి షాక్.. లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిన కీలక నేత

● మంగళగిరిలో టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు
● మంత్రి లోకేశ్ సమక్షంలో పార్టీలో చేరిన వైసీపీ నేత రజనీకాంత్
● స్థానిక ఎన్నికల్లోనూ భారీ మెజార్టీతో గెలవాలని పిలుపు
● మంగళగిరిలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న లోకేశ్
● రజనీకాంత్‌తో పాటు టీడీపీ తీర్థం పుచ్చుకున్న 25 కుటుంబాలు




**మంగళగిరి,కలంకౌంటర్ :** మంగళగిరి నియోజకవర్గంలో అధికార తెలుగుదేశం పార్టీలోకి చేరికల పర్వం కొనసాగుతోంది. తాజాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, గుంటూరు పార్లమెంట్ వైసీపీ ఉపాధ్యక్షుడు వడ్డేశ్వరపు రజనీకాంత్ తన మద్దతుదారులతో కలిసి టీడీపీలో చేరారు. బుధవారం ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆయనకు, మరో 25 కుటుంబాలకు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. "2024 సార్వత్రిక ఎన్నికల కంటే

- 2లో

## ఓటు వేసి గెలిపించండి.. బందరును అభివృద్ధి చేసి చూపిస్తా

● ఓటర్లను కోరిన కూటమి మేయర్ అభ్యర్థిని అబ్దుల్ అబీదా ● మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా మ్యాండెట్ అందుకున్న అబీదా ● నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తానన్న అబీదా




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థ ఎన్నికల్లో కూటమి బలపర్చిన టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే నగరాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని మేయర్ అభ్యర్థిని షేక్ అబ్దుల్ అబీదా నగర ప్రజలను కోరారు. మంగళవారం రాత్రి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ప్రముఖ బీసీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు (బుల్లయ్య) చేతుల మీదుగా పార్టీ మ్యాండెట్ ను ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా అబీదా మాట్లాడుతూ ముందుగా మేయర్ గా పోటీ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవ చేసుకునే అవకాశం కలిగినందుకు సంతోషిస్తున్నానన్నారు. గడిచిన రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. మేయర్ గా తనను గెలిపిస్తే మచిలీపట్నంలోని కూటమి పెద్దల సహాయ సహకారాలతో నగర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ మచిలీపట్నం అభివృద్ధికి అవిరళ కృషి చేస్తున్నారన్నారు. నగరంలో డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తాగునీటి సరఫరాలో వస్తున్న చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ చేస్తానన్నారు. ప్రతి ఇంటికి సకాలంలో స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. ఆర్థిక సంఘం నిధుల ద్వారా అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని అబ్దుల్ అబీదా ఈ సందర్భంగా నగర ప్రజలకు తెలియజేశారు.

## అబ్దుల్ అబీదా గెలుపులో భాగస్వాములవ్వండి

● మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పై కూటమి జెండా ఎగరాలి ● టీడీపీ అభ్యర్థులకు బీ.ఫారాలు అందజేసిన మంత్రి కొల్లు రవీంద్ర ● బీ.ఫారాలు అందుకున్న ప్రతి ఒక్కరూ ఘన విజయం సాధించాలి ● ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించండి ● ఎన్నికల ప్రచారంలో జనసేన, బీజేపీని కలుపుకువెళ్లాలన్న మంత్రి కొల్లు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం మేయర్ గా పోటీ చేస్తున్న కూటమి బలపర్చిన టీడీపీ అభ్యర్థిని షేక్ అబ్దుల్ అబీదా విజయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టీడీపీ అభ్యర్థులకు మంత్రి కొల్లు రవీంద్ర బీ.ఫారాలను అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం చేసి పంపిన బీ.ఫారంను టీడీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ బీసీ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు (బుల్లయ్య), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు రొండి కృష్ణ యాదవ్ తదితర టీడీపీ నేతలతో కలిసి బీ.ఫారంను అందజేశారు. అనంతరం 38 మంది కార్పొరేటర్ అభ్యర్థులకు బీ.ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ బీ.ఫారం తీసుకున్న ప్రతి అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించాలన్నారు. ముఖ్యంగా మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదాను గెలిపించుకునే బాధ్యతను ప్రతి ఒక్క కూటమి కార్పొరేటర్ అభ్యర్థి తీసుకోవాలన్నారు. ఉన్నత విద్యావంతురాలైన అబ్దుల్ అబీదాను సీఎం చంద్రబాబు కూటమి తరపున మేయర్ అభ్యర్థి గా నిలిపారన్నారు. ఎంతో రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుండి ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చిన ప్రజలు కూడా ఆశీర్వదించాలన్నారు. అబీదా మామయ్య కలీం బేగ్, వారి అత్తయ్య మొవ్వ పార్వతి నాలుగు పర్యాయాలు కౌన్సిలర్ గా సేవలు అందించి మచిలీపట్నం అభివృద్ధిలో భాగస్వాములయ్యారన్నారు. అబీదా భర్తగా ఉన్న హసీమ్ బేగ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా సేవలు అందిస్తూ తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉన్నారన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు తెలియజేసి అబీదా గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి తమ తమ డివిజన్లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించాలన్నారు. టీడీపీ పోటీ చేస్తున్న ప్రతి డివిజన్ లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. మేయర్ ఓటుతోపాటు కార్పొరేటర్ ఓటును సైకిల్ గుర్తుపై పడేలా ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. పొత్తులను దృష్టిలో పెట్టుకుని జనసేన, బీజేపీ నాయకులను కలుపుని ప్రచారాలు సాగించాలన్నారు. డివిజన్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరును కలిసి ఓట్లు అభ్యర్థిం చాలన్నారు. ఓట్ల అభ్యర్థన సమయంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మచిలీపట్నంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్, పార్టీ నాయకులు ఇలియాస్ పాషా, పిప్పళ్ల కాంతారావు, బచ్చుల బోస్, సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.







**శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో అమ్మవారిని దర్శించుకున్న కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా.**
-మచిలీపట్నం,కలంకౌంటర్ :

## అర్థవీడు జడ్పీటీసీ అభ్యర్థిగా నన్నెబోయిన రవికుమార్....




**గిద్దలూరు(అర్థవీడు),కలంకౌంటర్ :** అర్థవీడు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా బుధవారం నన్నెబోయిన రవికుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. గతంలో వైఎస్సార్ సిపి అధికారంలో ఉన్నప్పుడు అర్థవీడు ఎంపిపిగా సేవలందించారు.

## 20వ డివిజన్లో వైసీపీ ప్రచారం



స్థానిక 20 వ డివిజన్ లో గాజుల భగవాన్ సతీమణి గాజుల శ్రీదేవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, రాబోయే ఎన్నికలకు సంబంధించి వారి ఓటు ప్రాధాన్యత గురించి చర్చిస్తూ ప్రచారం చేసారు.

## గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి డా జెవి నారాయణ

- ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి ని చూసి ఓటెయ్యండి...కూటమి చైర్మన్ అభ్యర్థి డా.జెవి నారాయణ.




**గిద్దలూరు,కలంకౌంటర్ :** దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి తనకు మున్సిపల్ ఎన్నికలలో ఓటెయ్యాలని కూటమి అభ్యర్థి డా జెవి నారాయణ కోరుతున్నారు. దేశంలో సైద్ధాంతిక బలం, క్రమశిక్షణ, పటిష్టమైన నాయకత్వం కలిగిన పార్టీ బిజెపి అని అన్నారు. సబ్ కాసాత్ సబ్ కా వికాస్ సబ్ కా విస్వాస్ బిజెపి నినాదమని తెలిపారు. సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయి ప్రజలకు అందజేసిన పార్టీ బిజెపి, కూటమి ప్రభుత్వం అన్నారు. గిద్దలూరు పట్టణంలో ప్రధాన మైన నీటి సమస్య, మౌలిక సదుపాయాలు, విద్య,వైద్యం ఉపాధి అవకాశాలు శాసనసభ్యులు ఎం.అశోక్ రెడ్డి సహకారంతో పరిష్కరించేందుకు తనకు ఒక సారి అవకాశం ఇవ్వాలని, ఓటేసి గెలిపించాలని డాక్టర్ నారాయణ కోరారు.

## పెద్ద దోర్నాల జడ్పీటీసీ బరిలో కందుల రామ్‌రెడ్డి..

- మార్కాపురం జిల్లా పరిషత్ చైర్మన్గా టిడిపి టికెట్ ఆశిస్తున్న రామిరెడ్డి.....
- కొంతకాలంగా రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ.....



**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలం నుంచి జడ్పీటీసీ అభ్యర్థిగా కందుల రామ్‌రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా జరుగనున్న జిల్లా పరిషత్ ఎన్నికలలో జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా టిడిపి నుండి టికెట్ ఆశిస్తున్నారు. అభ్యర్థి ఎంపిక జరుగనున్న సమయంలో అనూహ్యంగా దోర్నాల నుండి నామినేషన్ దాఖలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది.

## మంగళగిరిలో వైసీపీకి షాక్.. లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిన కీలక నేత

(మొదటిపేజీ తరువాయి)

స్థానిక ఎన్నికల్లోనే ఎక్కువ మెజార్టీ సాధించాలి. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ఎన్డీయే పక్షాన నిలబడటమే మనకు శ్రీరామరక్ష. అప్పుడే మనం అనుకున్న అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.గత పదేళ్ల పాలనను, తన రెండున్నరేళ్ల పనితీరును బేరీజు వేసుకుని ప్రజలు ఓటు వేయాలని లోకేశ్ కోరారు. మంగళగిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ, ఆసుపత్రి, కమ్యూనిటీ భవనాలు, పార్కులు వంటి ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈ అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అహర్నిశలు పనిచేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మాజీ ఎంపీపీ అయిన రజనీకాంత్‌తో పాటు, చిలువూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు తోటకూర సీతారామయ్య, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ యాళ్ల జయలక్ష్మి, ఇతర టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల్లో ఆదర్శంగా ఏపీ



(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అందుకే తాను అధికారంలో ఉన్నప్పుడల్లా శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. ఇటీవల ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దేశ భద్రతకు భంగం కలిగించే కుట్రలను ఛేదించి పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచిందని అభినందించారు. పోలీసు విధుల్లో ధైర్యంతోపాటు మానవత్వం కూడా అవసరమని సీఎం సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరూ తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో వస్తారని, కొందరు భయంతో, మరికొందరు కన్నీళ్లతో వస్తారని చెప్పారు. వారి సమస్యలను సానుభూతితో విని, గౌరవంగా వ్యవహరించి, సత్వర పరిష్కారం చూపాలని కోరారు. పోలీసుల తక్షణ స్పందన ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని ఉపేక్షించకూడదని, రాజకీయాలు నేరస్థులకు రక్షణ కల్పించకూడదని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీలు, సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత..** నేరాలకు పాల్పడే పద్ధతులు మారుతున్నందున దర్యాప్తు విధానాల్లోనూ మార్పులు రావాలని చంద్రబాబు అన్నారు. ఒక్క ఫోన్‌కాల్, లింక్, సందేశంతో జీవితకాలం కష్టపడి సంపాదించిన సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్నవారు సైతం ఈ మోసాలకు బలి అవుతున్నారని అన్నారు. నేరాలను ఛేదించడం పోలీసుల సమర్థతకు నిదర్శనమైతే, అవి జరగకుండా నివారించడం అత్యుత్తమ పోలిసింగ్ కు నిదర్శనమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను గుర్తించడంతోపాటు, డేటా విశ్లేషణతో వాటి వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీయాలని సూచించారు. డ్రోన్ల వినియోగాన్ని నిఘా సహా వివిధ అవసరాలకు విస్తరించాలని చెప్పారు. ఏఐ లాంటి సాంకేతికతను ఉపయోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో ఏపీ పోలీసులే అగ్రగాములనే గుర్తింపు దేశవ్యాప్తంగా రావాలని ఆకాంక్షించారు. వెల్త్, హెల్త్, హ్యాపీ ఏపీ లక్ష్య సాధనలో పోలీసుల పాత్ర కీలకమని సీఎం పేర్కొన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ బృందం చేస్తున్న కృషిని అభినందించారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా మహిళలకు భద్రత కల్పించ లేకపోతే ప్రయోజనం లేదని అన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే నేరస్థులు భయపడే పరిస్థితి తీసుకురావాలని సూచించారు.

**పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అండగా..** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం మె-ుత్తం రోడ్డున పడుతుందని, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలని చెప్పారు. తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీసు అమర వీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పోలీసుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. అమరుల త్యాగాలకు ఘనమైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి వంగల పూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితరులు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. షహీద్ పుస్తక్ టోలీ, అమరులు వారు పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు సంస్మరణ నిధికి సీఎం విరాళం అందించారు. పోలీసు శాఖలోని వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ పరికరాలు, ఆక్టోపస్ సహా ఇతర విభాగాల ఆధునిక ఆయుధాల వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. నిఘా వ్యవస్థలో డ్రోన్ల వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి .....పెడన ఎమ్మెల్యే కాగిత విజ్ఞప్తి




**బంటుమిల్లి,కలంకౌంటర్ :** మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం కూటమి అభ్యర్థులను గెలిపించాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు .బుధవారం బంటుమిల్లి మండల పరిషత్ లో ఎంపీటీసీల నామినేషన్ల కార్యక్రమం సందర్భంగా మీడియా పాయింట్ వద్ద ఆయన కొద్దిసేపు పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటుమిల్లి మండల పరిషత్తు అధ్యక్షురాలుగా కోటమి అభ్యర్థిగా ముంజులూరు ఎంపీటీసీ నుండి పోటీ చేస్తున్న దిశీటకుర్తి ధనలక్ష్మిని నిర్ణయించడం జరిగిందన్నారు. ఎంపీపీగా ధనలక్ష్మిని అలాగే కూటమి అభ్యర్థులను ప్రజలు తప్పకుండా గెలిపించాలని ఈ సందర్భంగా కాగిత కోరారు .అన్ని సెగ్మెంట్లలోనూ కోట మీ అభ్యర్థులను ఖరారు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పినవన్నీ చేసుకొస్తుందని ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు .కోట్లాది రూపాయల నిధులతో పెడన నియోజకవర్గం లోని మండలాలను అలాగే పెడన మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తున్నామని చెప్పారు అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో జరుపుతున్నట్లు పేర్కొన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల కలయికలో రాష్ట్రం ముందుకెళుతుందని చెప్పారు గత వైసిపి ప్రభుత్వం అరాచకాలు చేసిందే గాని అభివృద్ధి చేయలేదన్నారు అన్ని గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని మంచి ప్రభుత్వాన్ని ఎలాగైతే ఎన్నుకున్నారు అలాగే కోట మీ అభ్యర్థులను కూడా గెలిపించి మండల పరిషత్ అభివృద్ధికి పెడన నియోజకవర్గం అభివృద్ధికి పెడన మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే కాగిత కోరారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## కూరగాయలు అమ్మిన అభ్యర్థి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఎన్నికల ప్రచారంలో సరదాగా కూరగాయలు అమ్మిన బందరు 09వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి శానం వెంకట విజయలక్ష్మి.



## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన టిడిపి చైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ......



**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం మున్సిపల్ ఎన్నికలలో కూటమి చైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున బుధవారం ప్రచారం ప్రారంభించారు. 38వ వార్డు తెదేపా కౌన్సిలర్ అభ్యర్థి తిమ్మిశెట్టి వెంకటరమణతో కలిసి స్థానిక జగదీశ్వరి టాకీస్ నుండి ప్రచారాన్ని ప్రారంభించారు. టిడిపి హయాంలోనే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక 50కోట్లకు పైగా రహదారుల అభివృద్ధి చేశామన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాలు, విద్య, ఉపాధి, వైద్యం అందించేందుకు టిడిపికి ఓటు వేయాలని కోరారు. మార్కాపురం పట్టణ అభివృద్ధికి తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో టిడిపి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన 25 కుటుంబాలు



**కావలి,కలంకౌంటర్ :** బోగోలు మండలం, అల్లి మడుగు పంచాయతీ పరిధిలోని అల్లి మడుగు గ్రామానికి చెందిన 25 కుటుంబాలు క్లస్టర్ ఇంచార్జ్ ఇందుపూర్ రామ్మోహన్ రెడ్డి, గట్టాల సుబ్బయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, అధికార తెలుగుదేశం పార్టీలో చేరాయి.?స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో ఈ కుటుంబాలు అధికారికంగా టీడీపీ కండువాలు కప్పుకుని పార్టీలోకి వచ్చాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.?టీడీపీలో చేరిన అల్లి మడుగు నాయకులు కుటుంబాల సభ్యులు కాకాని రమేష్, ఎస్.కె. రఫీ, పి. చిన్న పోలయ్య, నిడిగుంటరవి, పొంగులూరు వెంకటస్వామి,పొంగులూరు తిరుపతి, జి. శ్రీరాములు, ఎస్.కె. కమల్ షాహిద్, జి. కిరణ్, కాకాని సురేష్, కాకాని సోలమన్, ఎం. మహేంద్ర, కె. శ్రీనివాసులు, కె. కిరణ్, ఎన్. చంద్రశేఖర్, పి. కిషోర్, బి.వెంకటస్వామి, ఎస్.కె. మహమ్మద్ షాహిద్, పి. గోపి, పి. శ్రీను తదితరులతో పాటు మరికొన్ని కుటుంబాలు స్వచ్ఛందంగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి.?



52వ డివిజన్ లో ప్రచారంలో పాల్గొన్న వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి కనుమూరి సంతోష్ కుమార్

-మచిలీపట్నం,కలంకౌంటర్ :



# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ










**ఒంగోలు,కలంకౌంటర్ :** అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ రాజబాబు ,జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు,,పోలీసు అధికారులు పాల్గొని అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్చాలను ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే గొప్ప సేవ అని కొనియాడారు. విధి నిర్వహణలో 154 మంది పోలీసులు ప్రాణత్యాగం చేయడం వారి అంకితభావానికి, త్యాగనిరతికి నిదర్శనమన్నారు. పోలీసులంటే ప్రజల్లో ఎంతో నమ్మకం ఉంటుందని, ఏ చిన్న సంఘటన జరిగినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులేనని తెలిపారు. మహిళల విషయంలో చిన్నపిల్లల విషయంలో ఏదైనా సంఘటన జరిగితే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులేనన్నారు. పోలీసు విధి నిర్వహణలో అనేక సవాళ్లు ఎదురవుతుంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. విధి నిర్వహణలో విమర్శలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా అధిగమిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. గత సంవత్సర కాలంగా జిల్లాలో నేరాల రేటు తగ్గుముఖం పట్టిందని, రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. మహిళల రక్షణ విషయంలోనూ గణనీయమైన పురోగతి ఉన్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమర పోలీసు సోదరులకు అశ్రునివాళులర్పిస్తూ యావత్ భారతదేశం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. 1959 వ సంవత్సరము అక్టోబరు 21వ తేదిన జమ్మూ కాశ్మీర్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సముద్రమట్టానికి 5000 మీటర్ల ఎత్తున గల దేశ సరిహద్దు అయిన లడక్ లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతములో భారత దేశం పై చైనా దురాక్రమణకు పాల్పడినదని, రక్తాన్ని గడ్డకట్టించే చలిలో దేశరక్షణ కోసం కాపల డ్యూటీ లో వుండి అకస్మాత్తుగా దొంగదెబ్బ తీసిన చైనా ముష్కర సైనికులతో వీరోచిత పోరాటము చేసి 10 మంది జవాన్లు అశువులు బాసారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరము అక్టోబరు 21 న "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం" జరుపుకుంటున్నామని, ఇటీవలే భారత ప్రభుత్వము అక్టోబరు 21వ తేదీని "నేషనల్ పోలీస్ డే" గా ప్రకటించిందని తెలిపారు. మన దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో అహర్నిశలు విధులు నిర్వహిస్తున్న సైనికులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి శత్రువులతో వీరోచితంగా పోరాడుతున్నారని తెలిపారు. అదే విధంగా, సమాజ రక్షణ కోసం శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమైన పోలీసు సోదరులు ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం, ఫ్యాక్షనిజం వంటి విచ్ఛిన్నకర శక్తులతో పాటు నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తులపై పోరాడుతూ సమసమాజ నిర్మాణానికి కంకణబద్ధులై అమరులౌతున్నారన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగనిరతి నిత్యం స్ఫూర్తిదాయకమని, పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి వారి త్యాగాలు ఉత్తేజాన్ని అందించాలని ఆకాంక్షించారు. వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా, మన హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకుని వారి అమూల్యమైన త్యాగాలకు సెల్యూట్ చేస్తూ ఘనంగా నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. సరిహద్దులను కాపాడే సైన్యంతో పోల్చుకుంటే, సమాజంలో అంతర్గత శాంతిభద్రతలను కాపాడే పోలీసుల విధినిర్వహణ క్లిష్టంగా మరియు ప్రాణాంతకంగా తయారై, పోలీసు ఉద్యోగం కత్తిమీద సాములాగా తయారయిందనే విషయం మీకందరికీ తెలిసిందే. సమాజంలో ఏ చిన్న సంఘటన జరిగినా పోలీసు శాఖపై ఎంతో ఒత్తిడి ఉంటుంది. శాఖాపరమైన ప్రతిష్ట అక్కడ ముడిపడి వుంటుంది. అందుకే విధినిర్వహణలో భాగంగా మనము అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. అయినను అన్నింటికి ఓర్చుకొని, సాంప్రదాయక పోలీసు విదానలతో పాటుగా, ఆధునిక పోలీసింగ్ టెక్నిక్ లు అలవరచుకొని, సమాజంలో ప్రతిఒక్కరు మనల్ని మెచ్చుకునేలా వ్యవహరిస్తూ ఆడుగు ముందుకు వేయవలసి వుంటుంది. మనదేశంలో ఈ సంవత్సరము శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై విధినిర్వహణలో 154 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారు. మృతవీరులందరికి జోహార్లు తెలియజేస్తూ నివాళులు అర్పిద్దాం. నేటి మననిశ్చింత జీవనం వారి అవిశ్రాంత త్యాగఫలం అందుకే ఆ అమరులను స్మరించుకుందాం. ఈ కార్యక్రమంలో ఉప రవాణా శాఖ కమిషనర్ అర్.సుశీల, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) యన్.యుగంధర్ బాబు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్)వెంకటేశ్వర్లు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీధర్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఎస్సైలు,అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

## -17 వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి సాయి కిరణ్





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** డివిజన్ అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని 17 వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉడత్తు సాయి కిరణ్ విజ్ఞప్తి చేసారు. ఎన్నికల ప్రచారం లో ఓటర్లను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలకు సంక్షేమ పధకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ అభ్యర్థి మల్లెపు ప్రసన్న లక్ష్మి తో కలిసి మేయర్ అభ్యర్థి తాడికొండ శ్రీదేవి ప్రచారం చేసారు.

# ఆశీర్వదించండి.... అభివృద్ధి చేస్తా - వైసీపీ మేయర్ అభ్యర్థి శ్రీదేవి





**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు మేయర్ అభ్యర్థి గా గెలిపించి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి తీరతానని వైసీపీ మేయర్ అభ్యర్థి తాడికొండ శ్రీదేవి విజ్ఞప్తి చేసారు. మంగళవారం నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలనీ కోరారు. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# గిద్దలూరు పట్టణ అభివృద్ధి కోసం ఓటెయ్యండి....

**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు పట్టణ అభివృద్ధి కోసం తనకు ఓటేయాలని వైఎస్ఆర్సిపి గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ భూమా బాల నరసింహారెడ్డి కోరారు. నామినేషన్ల అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులతో గిద్దలూరు మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆయన ప్రచారం ప్రారంభించారు. గిద్దలూరు మున్సిపాలిటీలో తాగునీరు రోడ్లు డ్రైనేజీలు మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తానని అన్నారు. గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు ఇప్పటికీ ప్రజలు గుర్తు చేస్తున్నారని ఆయన అన్నారు. వైసిపి ప్రచారంలో గిద్దలూరు వైఎస్సార్ సీపీ ఇన్చార్జి కె.పి.నాగార్జున రెడ్డి,కాతా నర్శింహారెడ్డి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు



గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ వైసిపి అభ్యర్థి డాక్టర్ భూమా బాల నరసింహారెడ్డి



# శోభాయమానంగా అమ్మవారి గ్రామోత్సవం




**కావలి,కలంకౌంటర్ :** స్థానిక సంకులవారి తోటలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వైభవంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఉత్సవాల చివరి రోజున అమ్మవారు దుర్గాదేవి విశేష అలంకారంలో దర్శనమిచ్చి భక్తులకు కటాక్షించారు. అనంతరం నిర్వహించిన అమ్మవారి గ్రామోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా సాగింది.

# మూడు నామినేషన్లు ఉపసంహరించుకున్న గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కృష్ణ కిషోర్ రెడ్డి.....

● కూటమి పొత్తులకు వీడిన చిక్కుముడి. .... ● కూటమి, వైఎస్సార్ సీపీల మధ్యనే పోరు....



**గిద్దలూరు,కలంకౌంటర్ :** మార్కాపురం జిల్లా గిద్దలూరు మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల బరినుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి బుధవారం తాను వేసిన మూడు నామినేషన్ లు ఉపసంహరించుకున్నారు. దీంతో ఛైర్మన్ ఎన్నికల పోరులో కూటమి పార్టీల మధ్య చిక్కుముడి వీడింది. ప్రధాన పోటీ వైఎస్సార్ సీపీ, కూటమి పార్టీల నుండి బిజెపి అభ్యర్థిగా డాక్టర్ జెవి నారాయణ రంగంలో నిలిచారు. టిడిపి శ్రేణుల నుండి, కార్యకర్తల నుండి వచ్చిన అభిప్రాయాలమేరకు నామినేషన్ వేశారు. అధిష్ఠానం సూచనలమేరకు కూటమి ధర్మాన్ని పాటించి, తాను నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు క్రిష్ణ కిషోర్ రెడ్డి తెలిపారు. నేటి నుండి టిడిపి,జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు సంయుక్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

# నిత్యవసరాల ధరలకు కళ్లెం వేయండి: అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



**విజయవాడ, కలంకౌంటర్ :** రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించి, సామాన్య ప్రజలపై భారం పడకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎల్నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ధరలు పెరుగుతున్నాయని, దాని ప్రభావం రాష్ట్రంపై పడకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్)పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బియ్యం, కందిపప్పు, ఉల్లి, వంటనూనె, పంచదార వంటి నిత్యావసరాల ధరలు పెరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతు బజార్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బియ్యం అమ్మకాలపై ఆయన ఆరా తీశారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని అధికారులు వివరించగా.. దీపావళి, సంక్రాంతి పండుగల సమయంలో కూడా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందుబాటులో ఉంచే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. మార్కెట్‌లో ఉల్లిపాయల సరఫరాను మరింత పెంచి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

# బి ఫామ్ లు పంపిణీ చేసిన మంత్రి కొల్లు













**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబిదా సహా 38 మందికి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు కొనకళ్ల జగన్నాథరావు , గొర్రెపాటి గోపిచంద్ , మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బి ఫామ్ లు అందజేసిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర . మచిలీపట్నం మున్సిపాలిటీలో కూటమి జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి అభ్యర్థి, ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు.





# ఎన్నికల ప్రచారం లో కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా..

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

OWNER, PUBLISHER AND EDITOR BY : CH.VASAVIDEVI, PRINTED AT : SANAM VENKATA RAJASEKAR ARUNODAYA NOTE BOOK MANUFACTURERS PVT LMT, 33-5-9, 3RD FLOOR, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA, KRISHNA , AP - 520002. PRGI NO. APTEL/2016/69464. CELL 9346935672.